# 30

# “కృప మీ అందరికి తోడైయుండును గాక”

## (13:10-12, 15-25)

మనం హెబ్రీ పత్రిక చివరకు వచ్చియున్నాము. శ్రమ పొందుతున్న క్రైస్తవులకు మరిన్ని సూచనలు చివరి వాక్యభాగములలో చేయబడ్డాయి. అలాగే గ్రంథకర్త చేసిన కొన్ని వ్యక్తిగత సూచనలనూ చూస్తున్నాము.

### బోధకుని నుండి హెచ్చరికలు (13:10–12, 15–17)

**దేవున్నే ఆరాధించి ఇతరులకు సహాయం చేయడం (13:10–12, 15, 16)**

10వ వచనంనుండి బలి అర్పణ భాష ఇక్కడవాడబడింది. క్రైస్తవ్యమును విమర్శిస్తున్న యూదా విమర్శకులకు ప్రతి స్పందించడం ఒక ఉద్దేశం. క్రైస్తవ్యంలో “బలిపీఠం లేదు” అని వారు అంటే, “మాకు బలిపీఠం ఉంది” (10 వ.) – అని అది ఆత్మీయ బలిపీఠం (సిలువ) అని వారు చెప్పాలి. “క్రైస్తవ్యంలో ప్రాయశ్చిత్త బలి లేదు” అని వారు అంటే, ప్రాయశ్చిత్త దినమున జంతు బలులను శిబిరం వెలుపట జరిగించినట్లే క్రీస్తు కూడా పట్టణం వెలుపట (యెరూషలేము) బలి అయ్యాడు అని వీరు సమాధానం యిస్తున్నారు (11, 12 వచనాలు; లేవీయకాండము 16:27).

“క్రైస్తవ్యంలో బలులను అర్పించే యాజకత్వములేదు” అని యూదులు అంటే, తనను తాను అత్యున్నత బలిగా అర్పించుకున్న యేసు గొప్ప ప్రధాన యాజకునిగానున్నాడు అని హెబ్రీ పత్రిక చెప్తుంది: “దేవునికి బలి అర్పించే క్రైస్తవులందరూ యాజకులు” (చూడు 1 పేతురు 2:9) అని 15, 16 వచనాలు తెలియజేస్తున్నాయి. ఇవి జంతు బలులు కావు (హెబ్రీయులకు 10:5), కానీ అవి ఆత్మీయ బలులు. క్రైస్తవులు అర్పించే బలులు ఏమిటి?

- మన “జిహ్వాఫలము” అయిన “స్తుతియాగమును” ఆయనకు అర్పించుదము (13:15).
- ఇతరులకు ఉపకార ధర్మము చేయడం అనే అర్పణ (16 వ.). (దేవుని పట్ల, ఇతరులపట్లను ప్రేమ ఒకదానినొకటి కలిసే ఉంటాయి [చూడు 1 యోహాను 4:20].)
- దేవునికి మన జీవితాలు సమర్పించుకునే “ఇతర బలులు” (16 వ.) – (చూడు రోమీయులకు 12:1, 2).

జంతు బలులయందు దేవునికి ఇష్టము లేదు (చూడు 10:6). ఆత్మీయ బలులయందే ఆయన సంతోషిస్తాడు (13:16).

**మీ నాయకుల మాట విని, వారికి లోబడియుండండి (13:17)**

హెబ్రీ క్రైస్తవుల పూర్వపు నాయకుల గురించి 13:7లో పేర్కొనబడింది. ఇప్పుడు ప్రస్తుత నాయకుల గురించి మనం చూస్తున్నాము. 17వ వచనంలోని “నాయకులు” అనే మాట సంఘంలోని పెద్దలను సూచిస్తుంది. మన నాయకులు లేఖన విరుద్ధంగా మాట్లాడుతుంటే వారిని లక్ష్యపెట్టకూడదు (అపొస్తలుల కార్యములు 5:29). తీర్పు మరియు అభిప్రాయంలో[1]మనం విధేయ ఆత్మను కలిగియుండాలి. ఈ పాఠకుల ఆత్మీయ సమస్యలలో భాగంగా, వారు సంఘం నుండి తప్పుకునే విధంగా, వారి బోధకుల మాటను పెడచెవిని పెట్టేవారిగా ఉన్నారని 17వ వచనం సూచిస్తుంది.

నాయకులకు లోబడియుండడం ఎందుకంత ప్రాముఖ్యం? దీని సమాధానం 17వ వచనం చివరి భాగంలో కనబడుతుంది. “వారు దుఃఖముతో ఆ పని చేసిన యెడల మీకు నిష్ప్రయోజనము గనుక దుఃఖముతో గాక, ఆనందముతో చేయునట్లు వారి మాట విని, వారికి లోబడియుండుడి.” పెద్దగా ఉండడం కంటే మరి ముఖ్యమైన బాధ్యత ఏదీ లేదు!

## స్నేహితుని నుండి విజ్ఞప్తులు (13:18, 19, 22, 24)

18నుండి 25వచనాలతో ఈ గ్రంథం ముగిస్తుంది. ఈ భాగంలో అనేక విజ్ఞప్తులున్నాయి. ఇవి ఒక బోధకుని నుండే, ఉపదేశకుని నుండే చేసిన విజ్ఞప్తివలె గాకుండా స్నేహితునినుండి వచ్చిన విజ్ఞప్తివలె ఉంటుంది.

**“మా నిమిత్తము ప్రార్థన చేయండి” (13:18, 19)**

పౌలు తన నిమిత్తం ప్రార్థన చేయుమని తన స్నేహితులను కోరేవాడు (రోమీయులకు 15:30; కొలొస్సయులకు 4:3; 2థెస్సలొనీకయులకు 3:1). ఈ గ్రంథకర్త కూడ అదే పని చేస్తున్నాడు (హెబ్రీయులకు 13:18). దీనిని మరి ఎక్కువగా చేయవలెనని అతడు వారిని ప్రోత్సహిస్తున్నాడు (19వ.). గ్రంథకర్త ఈ పత్రికను వారికి వ్రాస్తూ వారి హృదయమును గురించి ఆసక్తి కలిగియున్నాడు కాబట్టి వారి విషయంలో అతని మనస్సాక్షి నిష్కల్మషముగానే ఉంది. (సందేహంలేదు అతడు వారిని పునరుద్ధరించిన తరువాత ఎంతో చెప్పియుంటాడు [19వ.].)

**“హెచ్చరిక మాటను సహించుడి” (13:22)**

గ్రంథకర్త వారికి ఏమి వ్రాసియున్నాడో దానిని అంగీకరించుటకు హెబ్రీ క్రైస్తవులకు కష్టంగా ఉంటుందని అర్థం చేసుకున్న అతడు తన సందేశమును గ్రహించమని, వాటిని సహించుమని వ్రాస్తున్నాడు. అతడు ఎక్కువగా వ్రాశాడని కొంతమంది అనుకోవచ్చు. పత్రికలో విస్తారంగా వ్రాయబడిన వివిధ అంశాల విషయమై అతడు వాటిని సంక్షిప్తముగా పేర్కొన్నాడు.

**“ఒకనికొకడు వందనములు చెప్పుకొనుడి” (13:24)**

24వ వచనంలోని మొదటి భాగం సంఘంలోని కొంతమందికి మాత్రమే సంబంధించినట్లుగా ఉంది. ఇంతకు ముందు చెప్పిన ప్రకారం, కొంతమంది యూదా క్రైస్తవులు

సంఘం నుండి విడిపోయియుండవచ్చు. తమ్మును తాము సంఘారాధన నుండి వేరుచేసుకుని యుండవచ్చు (10:24, 25) వారి నాయకుల మాటలను కూడ తిరస్కరించియుండవచ్చు (13:17). వారు తప్పిపోయే ప్రమాదంలోనున్నారు (చూడు హెబ్రీయులకు 6:1–8; 10:23–31). వారు ఇతర సోదరులతో తమ సహవాసాన్ని పునరుద్ధరించుకోవాలి (వారిని కలవడం ద్వారా అది ప్రారంభమవుతుంది). సంఘంలో ఒకరినొకరు నమ్మకస్థులైయుండునట్లు చూడడం మన పని (చూడు 10:24).

### ముగింపు (13:20, 21, 23, 25)

పత్రిక ముగింపులో వ్యక్తిగత సూచన చేయబడింది (23 వ.), చివరి వచనాలు ఆశీర్వాదమును గురించినవి (20, 21 వచనాలు). చివరిగా ఒక క్లుప్త ఆశీర్వాదం (25 వ.). క్రొత్త నిబంధనలో ఆశీర్వాదం అనేది ఒక అద్భుతమైనది. యేసును గురించిన మాటను గమనించండి. హెబ్రీ క్రైస్తవులు యేసు నొద్దకు తిరిగి వచ్చి "ఆయనయందే స్థిరముగానుండాలి."[2] మనం క్రీస్తుకు నమ్మకస్థులమైయుంటే, "ప్రతి మంచి విషయములోను తన చిత్తం ప్రకారము చేయుటకు దేవుడు మనలను సిద్ధపరుస్తాడు." మనం కోరుకున్న మంచి విషయం కాదుగాని, ఆయన చిత్తం చేయుటకు అవసరమైన "మంచి విషయం" (21 వ.).

దేవుని కృప తన పాఠకులతో ఉండాలన్న ప్రార్థనతో పత్రిక ముగించబడింది. ఈ గొప్ప గ్రంథం యొక్క అధ్యయనమును మనం ముగిస్తుండగా, దేవుని కృప *ట్రూత్ ఫర్ టూడే* పాఠకులందరితోనూ ఉండునుగాక: "కృప మీ అందరికి తోడైయుండును గాక" (25 వ.)!

---

### ఉపదేశకులకు సూచనలు

నాయకత్వమును గురించిన సంచికలో మంచి అనుచరుడైయుండుటను గురించిన ఒక పాఠమును పొందుపరిచాము.[3] ఈ పాఠములో సంఘ సభ్యులు పెద్దల వైపు చూపవలసిన బాధ్యతల విషయమై హెబ్రీయులకు 13వ అధ్యాయంలోని వచనాలు ఉపయోగించబడ్డాయి:

1. కృతజ్ఞతతో ఆత్మతో వారిని జ్ఞాపకం చేసుకోవాలి (7వ వ.).
2. విధేయత ఆత్మతో వారిని గౌరవించాలి (17 వ.)
3. ప్రేమ ఆత్మతో వారిని స్వాగతించడం (24 వ.).

ఈ మూడు వచనముల యొక్క మరిన్ని పాఠములను ఈ పాఠంలో చూస్తాము. హెబ్రీయులకు 13ను బోధించునప్పుడు ఇది మీకు ఉపయుక్తంగా ఉంటుంది.

---

సూచనలు

[1]ఇక్కడ గ్రంథకర్త సంఘ పెద్దల మాట వినని వారి గురించి మాత్రమే చెప్తున్నాడు. పెద్దలు తమకు అప్పగింపబడిన వారి మీద "ప్రభువులుగా" ఉండరాదు అని మరో చోట బోధింపబడ్డారు (చూడు 1 పేతురు 5:3), అభిప్రాయం విషయంలో సంఘ సభ్యుల ప్రాధాన్యతలను సున్నితంగా వ్యవహరిస్తారు. తెలివైన పెద్దలు, వారి ప్రాధాన్యతలను చెప్పమని కూడా వారు సభ్యులను అడుగుతారు కూడా! [2]Neil R. Lightfoot, ACU extension class on Hebrews taught in Fort Worth, Texas, 26 October 1985. [3]David Roper, "Three 'R's' of 'Follow-ship,' " in "Developing Leadership," *Truth for Today* (July 2007): 36-37.